# అమెరి'కెవ్వు కేక'ల
# కథలూ – కమామీషులూ




## వంగూరి చిట్టెన్ రాజు
(హ్యూస్టన్. అమెరికా)

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా
స్థాపితం 1994
అమెరికా తెలుగు సారస్వత వేదిక

**అమెరి 'కెవ్వు కేక' ల కథలూ–కమామీషులూ...**

– వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

First Edition: October, 2020

ISBN: 1-892408-81-3

Publication # 91

© Author

E-mail: vangurifoundation@gmail. com

Published by:

**Vanguri Foundation of America** (**Houston, TX**)

**Dr. Vanguri Chitten Raju** (President),

3906, Sweet Hollow Court, Sugar Land, TX. 77498

Phone: 832 594 9054; E-mail: vangurifoundation@gmail. com

For Copies: in North America: Contact Author or Publisher

**For copies in India:**

* JV Publications (Jyothi Valaboju) Phone: 80963 10140, E-mail: jyothivalaboju@gmail. com
* Vanguri Foundation of America: VamseeRamaraju: e-mail: ramarajuvamsee@yahoo. co. in, ph: 9849023852, Kuntloor . R. R. District. 501505, Telangana
* Navodaya Book House, Hyderabad, Visalandhra, Navachetana and other Major Book Shops

Cover Design: **Sarasi**

Book Design and Production: **J. V. Publications** (Jyothi Valaboju),

Layout: **Srinivas Tripurana**

Price: ₹100 (India)

**Tax Deductible Donation:**

US$ 15. 00 (USA), U. S Federal tax ID: 76-0444238

# సెల్ఫీ పిచ్చి

అసలు ఇది నాకు చిన్నప్పుడూ లేదు, కాస్త పెద్దప్పుడూ లేదు, ఆ మాటకొస్తే తెలిసో తెలియకో క్వీన్ విక్టోరియాతో పెళ్ళప్పుడూ లేదు కానీ అదేమిటో పెద్దమ్మాయి పుట్టగానే ఉన్న వేపకాయంత వెర్రి కాస్త ముదిరి పిచ్చికి ప్రమోషన్ అయింది అని ఒప్పేసుకుంటాను. అనగా, సొంత పిల్లలు, మనవలు, మనవరాళ్ళు పుట్టుకొస్తే జీవితంలో జరిగే ప్రధానమైన మార్పు ఫోటోల పిచ్చి ముదరడం నాకు కూడా జరిగింది. ఎంత ముదిరిందీ అంటే.. స్నానాల గది, వంటిల్లు, పక్క మీద, చెట్ల మీద, నా నెత్తి మీద, వీపు మీద.. ఒకటేమిటి అన్ని చోట్లా ఆ చంటివాళ్ళ విన్యాసాల ఫోటోలు కొన్ని వందలూ, వేల గంటల వీడియోలు ఇప్పటికీ మా ఇంట్లో అడుగడునా కనపడుతూనే ఉంటాయి. ఇక పిల్లలు పెద్దయ్యాక ఆ పిచ్చి కాస్త తగ్గి, మళ్ళీ ఒరిజినల్ వేపకాయ సైజుకి తగ్గిపోయింది కానీ కానీ ఇదిగో.. ఈ వెధవ జేబులో ఫోన్లూ వాటిల్లో కెమేరాలూ, అందులో మనకి మనమే ఒంటరిగా అడ్డమైన భంగిమల్లోనూ ఫోటోలు తీసేసుకుని శునకానందం పడిపోయే రోజులు వచ్చేటప్పటికి “వయసు మళ్ళిందోయ్ మొగుడూ, ఏమిటా వెధవ్వేషాలూ” అని మా క్వీన్ విక్టోరియా గదమాయించినా ఈ పిచ్చి ముదిరి తలకి రోకలి చుట్టమనే విధంగా తయారయింది నా పరిస్థితి. అంతే కాదు ఎవరి పిచ్చి వారికి ఆనందం అనే సామెత ఈ విషయంలో నాకే కాదు అక్షరాలా యావత్ పవిత్ర భారతీయులకి అన్వయిస్తుంది అని కూడా అర్థం అయింది. “నీకు సెల్ఫీ పిచ్చి ఉంది అని తిన్నగా చెప్పి చావక ఈ పిచ్చి పిచ్చి వాగుడు అంతా ఎందుకూ అంది క్వీన్ విక్టోరియా నా చేతిలోంచి సెల్ ఫోన్ అరగంటలో ఐదో సారి లాగి పారేస్తూ. అప్పటికే అర డజను సెల్ఫీలు లాగేసాను... నాతో పెట్టుకుంటే అయినట్టే.

అవును. నేనేం అబద్ధం చెప్పడం లేదు... ఎందుకంటే నాకు పదిహేనేళ్ళు వచ్చేసినా

# గణతంత్ర దినోత్సవాలూ-
# గవర్నర్‌ల ప్రసంగాలూ

మొన్నటి జనవరి 26, 2020 నాడు మన పవిత్ర భారతదేశంలోనే కాక, ఇక్కడ అమెరికాలో అనేక దౌత్య కార్యాలయాలూ, ఇండియా సంఘాలూ, ఇండియా రాజకీయ పార్టీల అమెరికా విభాగాలూ.. ఇలా చాలా చోట్ల మన 71వ గణతంత్ర వేడుకలు కొన్ని చోట్ల 'ఘనం'గానూ, మరి కొన్ని చోట్ల 'గనం' గానూ జరిగాయి. ఒత్తూ 'ఘనం' గా అంటే.... అక్కడ జవానులు, ఎన్. సి. సి. వాళ్ళూ, పోలీసులూ వగైరాల కవాతు ప్రదర్శనలతో ఆర్భాటంగా జరిగాయి అని అర్ధం. అలాంటివి అమెరికాలో కుదరవు కనక ఇక్కడ ఒత్తు లేకుండా ఉత్తుత్తి నే 'గనం' గా జరిగిన వాటిల్లో కేకులు 'కత్తిరించుకుని' ఒకరికొకరు తినిపించుకుని ఎవరి మూతి వాళ్ళే తుడుచుకుంటారు. మా చిన్నప్పుడు మా హైస్కూల్లో కుర్ర వెధవలందరినీ.. అంటే నా బోటి గాళ్ళకి మంచి బట్టలు వేసి, అలవాటు లేని కంఠలంగోటీలు కట్టి, ఎక్కడో ఉన్న పురపాలక సంఘం కార్యాలయానికో, మరెక్కడో ఉన్న కలెక్టర్‌గారి బంగళాకో 'తోలు'కెళ్ళేవారు. అది నిజంగానే తోలు కెళ్ళడం.. ఎందుకంటే గేదెలనీ, మేకలని తోలేవాళ్ళ దగ్గర కర్రలు ఉన్నట్టు మేష్టర్ల చేతుల్లో బెత్తాలు ఉండేవి. ఇక జెండా వందనం అయ్యాక, మ్యునిసిపల్ చైర్మన్ అయితే పంచె కట్టుకుని తెలుగులోనూ, కలెక్టర్‌గారు అయితే సూటూ, బూటూ వేసుకుని ఇంగ్లీష్‌లోనూ గాంధీగారూ, అంబేద్కరూ, నెహ్రూ, పటేళ్ళ గురించి మాట్లాడేసి మమ్మల్ని ఆ మర్నాటి నుంచీ వాళ్ళలా ఉండమని గొంతు చించుకుని ఘోషించి, అప్పటికి నడిచి, నడిచి ఆయాసపడుతున్న మాకు బిళ్ళలూ, చాక్‌లెట్లూ పంచిపెట్టేవారు. అయితే ఆ రోజుల్లో టీవీలు లేవు కాబట్టి ఎక్కడో ఢిల్లీలో నెహ్రూగారు మాట్లాడిన ప్రసంగాన్నీ, హైదరాబాద్

# మాస్కులూ- రిస్కులూ

**మా** చిన్నప్పుడు తెలిసో తెలియకో నేనూ, మా తమ్ముడూ ఒకేలా ఉండేవాళ్ళం... అంటే మొహాలు కాదు. వెనకాల నుంచి చూస్తే అనమాట. ఆ మాట కొస్తే మేము 'అచ్చు గుద్దినట్టు'' బాపతు కుటుంబం కాదు. అంటే కొన్ని కుటుంబాల్లో కన్న తండ్రిని కానీ, తల్లిని కానీ చూసి వాళ్ళ తొమ్మిదో సంతానం దాకా చూస్తే అందరూ జిరాక్స్ కాపీల్లా ఉంటారు. ఒకే ముక్కు పొడుగు, మూతి వంకర, స్క్వేర్ మొహం, లేదా త్రికోణాకారం మొహం వగైరాలలో ఏదో ఒకటి చూసి ఫలానా వాళ్ళబ్బాయి అనో, అమ్మాయి అనో చూడగానే ఠక్కున చెప్పెయ్యవచ్చును. మాది వెనకబడిన వ్యవహారమో ఏమిటో తెలియదు కానీ, మా అన్నదమ్ములం, అప్పచెల్లెళ్ళం అందరం నలుపూ, తెలుపూ, ఆ రెండింటికీ మధ్య రంగులతో మా అమ్మకీ, బాబయ్యగారికీ.. ఆ మాటకొస్తే తెల్లటి మా బామ్మగారికీ, ఆవిడ బంగారం రంగుకి బొత్తిగా అతకని రంగుతో ఉండే మా తాతగారికీ సమ న్యాయం చేశాం. అందులో భాగంగానే రంగులో బంగారమే అయినా ముందు నుంచి చూస్తే మా తమ్ముడు త్రికోణం మొహంతో మా అమ్మ పోలిక, నేనేమో చతుర్భుజాకారంతో మా బాబయ్యగారి పోలికా అయినా, వీపు వేపు నుంచి చూస్తే ఒక్కలాగే ఉంటాం. ఇది ఎలా తెలిసిందీ అంటే.... మా చిన్నప్పుడు ఒకసారి ఎవరిదో బంధువుల ఇంటికి అందరం పెళ్ళికి వెళ్ళాం. ఎవరి హడావుడిలో వాళ్ళు ఉండగా, నేను అమాయకంగా నుంచుని పెళ్ళి తంతు చూస్తూ ఉంటే ఢభీమని వీపు మీద ఎవరో చరిచారు. హడిలిపోయి, వెనక్కి తిరగగానే ఒకాయన "ఏరా, ఆంజీ బావున్నావా? పెద్దవాడివి అయిపోతున్నావు, హా'' అని ఏదో అనబోతూ ఉంటే నాకు జరిగిన డామేజీ అర్థం అయింది. "సార్.. నేను రాజాని. మా తమ్ముడు ఆంజి అక్కడెక్కడో ఉన్నాడు'' అనగానే పాపం ఆయన కొంచెం చిన్నబుచ్చుకుని, "అయ్యో, అయామ్ సారీ. నువ్వట్రా... ఆంజి అనుకున్నాను' అనేసి అర్జంటుగా అక్కడినుంచి నిష్క్రమించాడు. నేను వీపు గోక్కునీ, అది అందక సరిగ్గా

# మరొక అమెరిక్యూపన్ల కథ

మొన్నీ మధ్య నాకూ, మా క్వీన్ విక్టోరియాకీ చిన్న విషయం మీద పెద్ద యుద్ధమై, ఐ – పోయింది. అంటే కాస్సేపు యుద్ధం అయి, అయిపోయింది... ఇలాంటి కీచులాటలు పది, పదిహేను నిముషాలవీ, అపుడప్పుడు అరగంటా, అరుదుగా రోజంతానూ, వారానికోసారి జరుగుతూనే ఉంటాయి కానీ యుద్ధ విరమణ తర్వాత శాంతియుతంగా కలిసి పెసరట్లు వేసుకుని కాపరం చేసుకునే బదులు ఈసారి నా మనసంతా కలవరపడి పోయింది.

**అసలు ఏం జరిగిందంటే...**

మొన్న 'కరోనా స్పెషల్ పిజ్జా, అంటూ సొంటూ లేకుండా కరోనా అంటకుండా మా కుంపటి నుంచి తిన్నగా మీ కొంపకే... 20 శాతం తగ్గింపు' అనే ప్రకటన టీవీలో చూసి ఆవిడకి నోరు ఊరిపోయి, కనీసం కాసిని బంగాళా దుంపలు అయినా వేయించ డానికి కూడా బద్ధకించి మా ఇద్దరి బక్కా, దుక్కా ప్రాణాలకి రెండు రోజులకి సరిపడా ఏకంగా 24 అంగుళాల పిజ్జా ఆర్డర్ చేసింది. ఆ పిజ్జా మీద ఆవిడకి ఇష్టమైన హేలపీనో పచ్చిమిరప కాయలు దండిగా ఎలాగా వేయిస్తుంది ... అంటే నూనెలో వేయించడం కాదు... ఆ పిజ్జా మీద చక్రాలుగా తరిగిన ఆ మిరపకాయలు ఆ పిజ్జా వాడికి చెప్పి వేయించడం అనమాట.. అలాంటి ఘాటు పిజ్జా వాడి కోసం చీటికీ, మాటికీ గుమ్మం కేసి కళ్ళప్పగించి ఎదురు చూడ్డం మొదలుపెట్టాను. సరిగ్గా ఆవిడ కళ్ళప్పగించి చూస్తున్న టీవీ సీరియల్ లో పాపం మాంచి పట్టు చీర అత్తగారిని జీన్స్ పంట్లాం కోడలు వెనకాల నుంచి కత్తితో పొడవబోయే ముందు ఆ పిల్ల నిఝంగా పొడుస్తుందా లేదా, లేదా అనే సస్పెన్స్ భరించలేని సమయంలో కొంప మునిగిపోయేటట్టు వీధి గంట మోగింది. నేను ఠక్కున లేచి. ముందు తలుపు కన్నంలో చూసి, క్షేమమే అని నిర్ధారించుకుని, తలుపు

# పుస్తక విమానం కథ

సెప్టెంబర్ 23–24, 2017 తేదీలలో అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 10వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు మరియు మొట్టమొదటి అమెరికా మహిళా రచయితల సాహిత్య సమ్మేళనం దిగ్విజయంగా జరిగింది. సుమారు 160 మంది ప్రతినిధులు, 30 సాహిత్య ప్రసంగాలు, పుస్తక విక్రయశాల వగైరాలతో రెండు రోజులు అందరం సాహిత్యానందం అనుభవించాం. నాకు వ్యక్తిగతంగా మటుకు భలే ఇబ్బందులు వచ్చాయి. ఎప్పటి లాగానే ఇలాంటి సభలకి విరాళాలు రావు కాబట్టి నేను పడే ఆర్థిక ఇబ్బందుల మాట కాదు... పుస్తక విమానాల బాధ.

విషయం ఏమిటంటే.. ఈ సదస్సు కోసం నేను వాషింగ్టన్ వెళ్ళడానికి ఎక్కే విమానానికి పుస్తక విమానం అని పేరు పెట్టుకున్నాను. అలా అంటే సరస్వతీ దేవి నన్ను కటాక్షించి నా విమాన ప్రయాణాలు ఇబ్బంది లేకుండా జరుగుతాయేమో అని ఆశ. కానీ నా జాతకం ఇలా ఉంటే ఆవిడ మటుకు ఏం చెయ్యగలదూ? ఆ వ్రాత వ్రాసింది వాళ్ళాయన బ్రహ్మగారే కదా.

ముందుగా విమానాశ్రయంలో కారు పార్కింగ్ దగ్గర మొదలయింది నా మొదటి పుస్తక విమాన కష్టం. ఎందుకో తెలీదు కానీ, నేను ఎప్పుడు వెళ్ళినా, పార్కింగ్ భవనం ఐదారు అంతస్తులలో ఏ అంతస్తులో పార్క్ చేసినా దాని దుంపతెగ నాకు ఎప్పుడు పార్కింగ్ స్పాట్... ఎలివేటర్‌కి ఆమడదూరంలోనే ఉంటుంది. అంటే ఒక పెద్ద పెట్టె, కంప్యూటర్ సంచీ.. అన్నీ మైలుదూరం నానా అవస్థా, ఆయాసం పడుతూ లాక్కుని వెళ్ళాలి. ఆ పెట్టెలకి చక్రాలు ఉన్నాయిగా అంటారేమో. కానీ నా జాతకం ప్రకారం నాలుగు చక్రాలలో మూడు మాత్రమే పనిచేస్తాయి. అన్నీ పెట్టెలకీ కుంటి కాళ్ళే. అక్కడ తోపుడు బళ్ళు ఉంటాయి కదా అంటారా? భలేవారే. అవి కూడా ఆ ఎలివేటర్ దగ్గరే ఉండి చస్తాయి. అన్నట్టు ఇప్పుడే ఈ ఎలివేటర్, లిఫ్ట్ అనే అంగ్ల పదాలకి తెలుగు మాట

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Amerikevvukekala+Kathalu+Kamamishulu**

* * *